

# అల్లరి వాసు

శ్యామల

వాసు చాలా అల్లరి పిల్లవాడు. ఎప్పుడూ గోళీ లాట లాడుతూ, పొరుగు వాళ్ళ తోటలకి జామకాయలు కోయటం, తోటి పిల్లలను కొట్టటం ఇలాంటి అల్లరి పనులే చేస్తూంటాడు.

వాసు తండ్రి రామశాస్త్రి రామాలయంలో పూజారి. దైవభక్తుడు. ఎప్పుడూ దేవాలయంలోనే కాలం గడు తూంటాడు. అయితే వాసుకు మాత్రం దేవు డంటే గిట్టదు. రామశాస్త్రి ఎంత ఆబతిమాలినా ఒక్క రోజుకూడా ఆలయం 'శుభ్రం చేయటం శుభ్రం చేయటం కాని, పూజ సామాను సర్ది పెట్టడం ఇలాంటి పనులు చేసేవాడు కాదు. పూజకు ఏ తోటలో నయినా పూలు కోసుకు రమ్మని పంపితే అందరి ఇళ్ళల్లోకి పోయి జామకాయలు, దొంకాయలు అరటిపళ్ళు కోసుకుని వచ్చే వాడు. రామశాస్త్రి కొడుకును తన తరవాత రామాలయంలో పూజారిగా చెయ్యాలని ఎంతో ప్రేమతో కొడుక్కు చ్చ చెప్పాడు ఒకరోజు పూజా సమయానికి కుయినా ఆలయం లోకికి రమ్మని. కాని వాడు ఆ సమయానికి ఏ పిల్లల తోనో వాదా లాడుతూ తండ్రి మాట వినే వాడు కాదు.

రామశాస్త్రికి బెంగ పట్టుకుంది కొడుకును గురించి. ఊరి వెలుపల నున్న ఆశ్రమంలోకి ఒక గొప్ప యోగి వచ్చాడని తెలిసి రామశాస్త్రి ఆయన దర్శనం చేసుకుని తన కొడుకు బాగుపడే ఉపాయం చెప్పమన్నాడు. "నా మాటంటే బొత్తిగా లక్ష్యం లేదు స్వామీ. వాడెలాగైనా నా మాట విని కాస్త ఆలయంలో పనులు చేస్తే నాకు ఎంతో ఉపకారం చేసిన వారవుతారు మీరు" అని ప్రార్థించాడు. "సరే వాసును పంపించు. నెల రోజుల కల్లా నీ మాటే వేదం అవుతుంది వాడికి. నువ్వే చూద్దువు కాని" అన్నారు స్వామీజీ.

ఇంటికి వెళుతుంటే దారిలో వాసు ఒక ఇల్లాలి తగవు లాడుతూ కనిపించాడు. "నా ఆవును కర్రతో వాత గొట్టటానికి నీకు చేతు లె వచ్చాయిరా వాసూ. గంగిగోవు లాటివాడు మీ నాన్న. నువ్వు మాత్రం ఆ తండ్రికి పుట్టవలసిన వాడివి కాదు. తల్లి లేని పిల్లవాడి వని మీ నాన్న ఎంత గారాబంగా పెంచాడు నిన్ను. కాని పాపం ఒక్క టూటన్నా ఆ రామాలయంలోకి అడుగుకూడా పెట్టేల పాపాన పోలేదు నువ్వు. పాపం మీ నాన్న బెంగంతా నీ గురించే" అంటున్నది ఆమె. వాసు ఫ్రో వాళ్ళందరి చేతా "మీ నాన్న మంచి వాడు, నువ్వు చెడ్డవాడివి," అనే మాటలు విని విని విని బాగా విసిగి పోయి పోయి వున్నాడు. చేతి కందిన రాయి తీసుకుని ఆమె ముఖాన విసిరి కొట్టి పరుగెత్తుకుని వచ్చాడు రామశాస్త్రి దగ్గరకు.

వెంటనే రామశాస్త్రి వాసూని స్వాముల వారి దగ్గరకు తీసుకుపోయి అప్పగించాడు. ఆ రోజు వాసూని ఉదయమే లేపి స్నానం చేయించి, పూజ దగ్గర కూర్చొ పెట్టుకునే వారు. ఆశ్రమంలో ఉన్న శిష్యులంతా భక్తులే. రాత్రిం బగళ్ళు వాళ్ళ మధ్య నుండటం, రోజూ పూలు కోయటం, ఆశ్రమం శుభ్రం చేయటం ఇలాటి పను లన్నీ చేయటం వలన వాడి మనసులో భక్తి భావం ఏర్పడింది.

ఒక రోజు ఆశ్రమంలో స్వాముల వారు శిష్యు లందరితో మాట్లాడుకున్నారు. వాసు వచ్చా డక్కడికి. "వాసూ చూశారా. చకచకా పని ఎలా చేసుకుంటు
"వాసూ చూశారా. చకచకా పని ఎలా చేసుకుంటు
న్నాడో. వాళ్ళ నాన్న వట్టి పోమరిపోతు. ఏ పనీ చేయటం చేతకాదు ఆయనకు" అన్నారు స్వాముల వారు. వాసు ముఖం సంతోషంతో వెలిగి పోయింది.

మరో రెండు రోజులు పోయాక స్వాములవారు ఏదో పని రామశాస్త్రి కప్ప జెప్పి, "నీకు ఈ పని చెబుతున్నానే కాని నువ్వు చేస్తావని నమ్మకం లేదు. నీకు బత్తిగా ఏ పనీ చేయటం రాదు" అన్నారు. రామశాస్త్రి తల వం చుకుని వెళ్ళి పోయాడు. వాసు మనసుకు కొంచెం బాధ కలిగింది.

స్వాములవారు రోజూ ఏదోవంకన వాసు ముందు రామశాస్త్రి సరియైన వాడు కాదనీ, గడుసు వాడనీ విమర్శించటం మొదలు పెట్టారు. ఒక రోజు అలాటి విమర్శ ఆయన చేయగానే అక్కడున్న శిష్యు లంతా గొల్లున నవ్వారు. అందరూ రామ శాస్త్రిని తలాక మాట అనటం మొదలు పెట్టారు. వాసుకు బాగా కోపం వచ్చింది. ఫ్రో వాళ్ళంతా మా నాన్న గంగిగోవులాంటి వాడని మెచ్చుకుంటుంటే ఈ స్వాముల వారు, వీళ్ళు మ నాన్న మంచివిడు ఎంతో మంచివాడు. మీ కేం తెలుసు మా నాన్న సంగతి. రోజూ మా నాన్న నలా తిడితే నే నసలు ఇక్కడ ఉండను" అన్నాడు వాసు.

స్వాముల వారుకూడా కోపం నటిస్తూ "మీ నాన్న అంత మంచి వాడయితే ఆయన దగ్గరకే పో. ఇక్కడెందుకు"? అన్నారు.

వెంటనే వాసు పరిగెత్తుకుంటూ రామాలయానికి వెళ్ళి వాళ్ళ నాన్న పక్కన నిలబడ్డాడు. దేవుడికి దణ్ణం పెట్టుకుంటున్నరామశాస్త్రి వాసూని చూచి కంగారు పడ్డాడు. "నాన్నా. నేనూ రోజూ నీతోపాటే ఈ ఆలయం శుభ్రం చేయటం, పూజలు చేయటం చేస్తా. ఇక్కడే ఉండి. మళ్ళీ అక్కడకు పంపకు మరి నన్ను. నువ్వు చెప్పినట్లే వింటాను" అన్నాడు. రామశాస్త్రికి సంగతి అర్థమై సంతోషంతో వుసూని కౌగిలించుకున్నాడు. ★